సోమవారం

09-09-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 450 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఇళ్ల స్థలాలు ఇస్తాం

ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తాం.. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది

### రవీంద్రభారతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

ముందడుగు తెలంగాణ:

తెలంగాణలో అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఇళ్ల స్థలాలు ఇస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. "గతంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనమే మిగతా 2లో

## భారత్‌లో ప్రాణాంతక మంకీ పాక్స్ కేసు నమోదు


ఓ యువకుడిలో ఎంపాక్స్ లక్షణాలు గుర్తింపు

కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడి



ముందడుగు జాతీయం:

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను వణికిస్తున్న ప్రాణాంతక మంకీపాక్స్ కేసు భారత్‌లో నమోదైంది. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దేశం నుంచి వచ్చిన ఓ యువకుడిలో ఎంపాక్స్ లక్షణాలు గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. వెంటనే అతడిని ఐసోలేషన్‌లో ఉంచామని, ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపింది. రోగి నుంచి నమూనా సేకరించి ఎంపాక్స్ నిర్ధరణ కోసం పంపించామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇదే సమయంలో వ్యాధి సంక్రమణ మూలాలను గుర్తించేందుకు కాంటాక్ట్ ట్రేసింగ్ కొనసాగుతోందని పేర్కొంది. ఈ వ్యాధి తీవ్రతపై జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ముందస్తుగానే మిగతా 2లో



ఎవరికి అర్థం కాని మందులు రాసిన వైద్యుడు

మిగతా 2లో




నిర్మాణంలో ఉన్న ఇళ్లను మాత్రమే కూల్చుతున్నాం

మిగతా 3లో



పారాలింపిక్స్‌లో భారత్‌కు పతకాల పంట

మిగతా 4లో




ఆ గ్రామంలో ప్రతి ఇంటిలో ఓ ఉపాధ్యాయుడు

మిగతా 4లో

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

రోడ్డు ప్రమాదంలో 17 మంది మృతి


ముందడుగు ఉత్తరప్రదేశ్:



ఉత్తరప్రదేశ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 17కు చేరింది. హత్రాస్ జిల్లాలోని చాంద్పా ప్రాంతంలో 93వ జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో హత్రాస్ నుంచి ఆగ్రాకు వెళ్తున్న వ్యానును.. ఆగ్రా- అలీగఢ్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మిగతా 2లో

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

జిరిబామ్ జిల్లాలో ఆరుగురు మృతి



ముందడుగు మణిపూర్:

మణిపూర్‌లో మళ్లీ గొడవలు మొదలయ్యాయి. రాష్ట్రంలో మళ్లీ హింస చెలరేగింది. జిరిబామ్ జిల్లాలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ఉదయం ఓ వ్యక్తిని నిద్రలోనే కాల్చి

ముందడుగు
సోమవారం, 09-09-2024, హైదరాబాద్

# అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఇళ్ల స్థలాలు ఇస్తాం



(మొదటిపేజీ తరువాయి)

పెంచుకోవాలి. గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్‌కు నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఏ వర్గంలో అయినా కొందరు చేసే పని వల్లనే ఇబ్బంది కలుగుతోంది. గతంలో సచివాలయానికి వెళ్లేందుకు మాకే అనుమతి లేదు. కొంత మందికి పాస్‌లు ఇచ్చి లోపలికి రప్పించి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉంది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీహార్‌లో రెండు భాగాలుగా విడిపోయిన రైలు

## *భయాందోళనలకు గురైన ప్రయాణీకులు*



ముందడుగు బీహార్:

ఢిల్లీ నుంచి ఇస్లాంపుర్ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ట్వినిగంజ్- రఘునాథ్‌పుర్ రైల్వే స్టేషన్ల మధ్య రెండు భాగాలుగా విడిపోవడం తీవ్ర కలకలం రేపింది. దీంతో ప్రయాణికులంతా భయాందోళనకు గురయ్యారు. ఆదివారం ఉదయం 11.08గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని.. ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో వెనుక నుంచి ఎలాంటి రైళ్లు రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పినట్లయింది. బిహార్‌లోని బక్సర్ సమీపంలో ఈ రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై తూర్పు మధ్య రైల్వే సీపీఆర్వో మాట్లాడుతూ.. ''దిల్లీ నుంచి ఇస్లాంపూర్ వెళ్లే మగధ్ ఎక్స్‌ప్రెస్ (20802) రైలు కోచ్‌ల మధ్య కప్లింగ్ విడిపోయింది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు ట్వినిగంజ్ దాటిన తర్వాత ఎస్ 6, ఎస్ 7 బోగీల మధ్య కప్లింగ్ తెగిపోవడంతో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న రెస్క్యూ, సాంకేతిక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేశాయి. ఈ మధ్యాహ్నం 2.25గంటలకు రైలుకు మరమ్మతులు పూర్తవ్వడంతో రైలు బయల్దేరింది. ఆ తర్వాత ఈ మార్గంలో మిగతా రైళ్లనూ అనుమతించాం. ఈ ప్రమాదంతో దాదాపు మూడు గంటలకు పైగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదానికి అసలు కారణాలు తెలుసుకొనేందుకు దర్యాప్తును ఆదేశించాం' అని తెలిపారు.

# భారత్‌లో ప్రాణాంతక మంకీ పాక్స్ కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

అంచనాలు వేసిందని.. ఆందోళన చెందాల్సి అవసరం లేదని చెప్పింది. ఇటువంటి కేసులు వెలుగు చూసిన సందర్భంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు ప్రాణాంతక ఎంపాక్స్ వ్యాప్తి ఆఫ్రికా దేశాల్లో ఆందోళనకర రీతిలో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే 18వేల అనుమానిత కేసులు, 926 మరణాలు సంభవించాయి. కొత్తరకం కేసులు ఇప్పటివరకు 258 నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఆఫ్రికాలోని బురుండి, రువాండా, కెన్యా, ఉగాండాతోపాటు స్వీడన్, థాయ్‌లాండ్ దేశాల్లోనూ ఈ కేసులు వెలుగు చూశాయి. భారత్‌లోనూ ఈ ఏడాది మార్చి తర్వాత ఈ కేసులు నమోదు కాలేదు.

# ఎంజిబిఎస్‌లో అరుణ్ టీ & స్నాక్స్ స్టోర్ ప్రారంభం




ముందడుగు హైదరాబాద్:

ఎంజిబిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ్ టీ అండ్ స్నాక్స్ స్టోర్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైపాల్ రెడ్డి ,అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, కె ఎస్ శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్ , డా.మేడే శాంతి కుమార్, విశ్వంబర పత్రిక అధినేత సత్యనారాయణ గుప్తా, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కంచర్ల బద్రి, వలిగొండ నరసింహ, ప్రశాంత్ చిన్న, హరీష్, దారమల్ల రామేశ్, బాన్సువాడ వేదాంత్ మౌర్య, జనార్ధన్, సాయి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ్ టీ అండ్ స్నాక్స్ యజమాని అరుణ్ అంబేద్కర్ కు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస



(మొదటిపేజీ తరువాయి)

చంపారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాల్పులు కూడా చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మరో ఐదుగురు సాయుధులు ప్రాణాలు కోల్పోయినట్లు మణిపూర్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు చూరాచాంద్‌పుర్‌లో మిలిటెంట్లకు చెందిన మూడు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశాయి. బిష్ణుపుర్ జిల్లాలో రాకెట్ దాడులను ఇక్కడ్నుంచే చేపట్టినట్లు తెలుస్తోంది.

రాకెట్ దాడుల్లో ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తొలి రాకెట్ దాడి తెల్లవారుజామున 4.30 గంటలకు ట్రోంగ్లావ్‌బిలో చోటు చేసుకుంది. ఈ దాడిలో రెండు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రెండో దాడి మ. 3 గంటలకు మొయిరంగ్‌లోని మాజీ సీఎం మైరెంబమ్ కొయిరెంగ్ నివాస ఆవరణలో జరిగింది. రాకెట్‌కు అమర్చిన బాంబులు పేలడంతో వృద్ధుడు మృతి చెందాడు. ఈ పరిణామాల నేపథ్యంలో చూరాచాంద్‌పుర్‌లోని మువాల్‌సంగ్, లైకా మువాల్సు గ్రామాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మూడు బంకర్లను పోలీసులు కూల్చేశారు.

## ఉత్తరప్రదేశ్‌లో
# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

15 మంది మరణించారు. దవాఖానలో చికిత్స పొందుతూ ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 17కు చేరింది. మరో 16 మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు. వారిలో 11 మందిని హాథ్రస్ హాస్పిటల్‌కు, ఐదుగురిని అలీగఢ్ దవాఖానకు తరలించామన్నారు.

మృతులను ఇర్షా ద్ (25), మున్నె ఖాన్ (55), ముస్కాన్ (16), తల్లి (28), తబస్సుమ్ (28), నజ్మా (25), భోలా (25), ఖుష్బు (25), జమీల్ (50), చోటే (25), అయాన్ (2), సుఫియాన్ (1), అల్ఫాజ్ (6), షోయబ్ (5), ఇష్రత్ (50), అప్పి (2), గుల్షన్‌గా గుర్తించారు. ప్రమాద విషయం తెలుసుకున్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ స్పందించారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

ముందడుగు
సోమవారం, 09-09-2024, హైదరాబాద్

## నిర్మాణంలో ఉన్న ఇళ్లను మాత్రమే
# కూల్చుతున్నాం


### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



ముందడుగు హైదరాబాద్:
ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోకి వచ్చే నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను మాత్రమే కూలుస్తున్నామని అక్రమ కట్టడాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదివారం వివరణ ఇచ్చారు. "ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైనా నివాసం ఉంటే ఆ ఇళ్లను పడగొట్టం. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంటే మాత్రం కూల్చేస్తాం. మల్లంపేట చెరువులో కూల్చి వేస్తున్న భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. బఫర్‌జోన్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారు. గతంలో కూడా వాటిని కూల్చేశారు. మళ్లీ నిర్మాణాలు చేపట్టడంతోనే ఇప్పుడు కూల్చివేస్తున్నాం. బిల్డర్ విజయలక్ష్మిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. మాజీ ఎమ్మెల్యే కాటసాని భూపాల్‌రెడ్డిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేశాం. నివాసం ఉంటున్న ఏ ఇంటినీ కూల్చబోమని ప్రజలందరికీ హామీ ఇస్తున్నాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న స్థలాలు, ఇళ్లు మాత్రం కొనుగోలు చేయొద్దు" అని రంగనాథ్ తెలిపారు.

# ఎవరికి అర్థం కాని మందులు రాసిన వైద్యుడు

### చర్యలు చేపట్టిన రాష్ట్ర ఆరోగ్యశాఖ



ముందడుగు మధ్యప్రదేశ్:
పేషెంట్లకు వైద్యులు రాసే మందులు అర్థమయ్యే విధంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు మారడంతో కొంతమంది వైద్యులు అర్థమయ్యే విధంగానే చీటీ రాస్తున్నారు. కాని తాజాగా ఓ డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్ చూసి రోగితో పాటు ఫార్మాసిస్టులు కూడా ఆశ్చర్యపోయారు..! మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లా నాగోడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఇటీవల ఓ వ్యక్తి చికిత్స కోసం వెళ్లారు. అక్కడ అమిత్ సోని అనే వైద్యుడు రోగిని పరీక్షించి కొన్ని మందులు రాశారు. చదవడం రాని ఆ వ్యక్తి దాన్ని పట్టుకుని ఆసుపత్రిలో ఉన్న ఫార్మసీ వద్దకు వెళ్లాడు. ఆ ప్రిస్క్రిప్షన్ చూసిన ఫార్మసిస్ట్ అవాక్కయ్యాడు. అందులో ఏముందో అర్థం కాక అక్కడి వారు తలపట్టుకున్నారు. తమ వద్ద ఆ మందులు లేవంటూ రోగిని పంపించారు.

ఆ చీటీ పట్టుకుని సదరు వ్యక్తి ఓ ప్రైవేటు మెడికల్ స్టోర్‌కు వెళ్లాడు. అక్కడున్న సిబ్బంది దాన్ని చూడగానే షాక్ అయ్యారు. ఎందుకంటే.. ఆ చీటీపై మందుల పేర్లు పిచ్చిగీతలు గీసినట్లుగా ఉన్నాయి. దీంతో ఆ ఫార్మసీ యజమాని దాన్ని ఫొటో తీసి నెట్టింట షేర్ చేశారు. దీంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. 'ఈ మందులు ఎక్కడ దొరుకుతాయో మరి' అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదికాస్తా ఆరోగ్యశాఖ దృష్టికి చేరడంతో అధికారులు దీనిపై చర్యలు చేపట్టారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ డాక్టర్ అమిత్ సోనీకి నోటీసులు జారీ చేశారు. అతని స్పందన వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. ఆ డాక్టర్ తన ఇంటి వద్ద ప్రైవేటు క్లినిక్ నిర్వహిస్తున్నారని, ప్రైవేటు ఫార్మసీలతో ఒప్పందాలు చేసుకుని రోగులు అక్కడే మందులు కొనేలా బలవంతం చేస్తున్నారని ఆరోపణలు బయటికొచ్చాయి. వాటిపైనా అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# యూట్యూబ్ చూస్తూ బాలుడికి శస్త్రచికిత్స

### నకిలీ వైద్యుడి భాగోతానికి బాలుడు బలి

ముందడుగు బిహార్:
సరైన విద్యార్హతలు లేని ఓ నకిలీ వైద్యుడు యూట్యూబ్ చూస్తూ బాలుడికి శస్త్రచికిత్స చేసిన ఘటన బిహార్‌లో చోటు చేసుకొంది. ఈ ఘటనలో బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరన్‌లో నివాసముంటున్న ఓ బాలుడు అనారోగ్యంతో పలుమార్లు వాంతులు చేసుకున్నాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు అతడిని సమీపంలోని గణపతి ఆస్పత్రికి తరలించారు. కాసేపటికే వాంతులు తగ్గిపోయాయి. ఈ క్రమంలోనే అక్కడున్న నకిలీ వైద్యుడు బాలుడి పిత్తాశయంలో రాళ్లు ఉన్నాయని.. వాటిని తొలగించేందుకు ఆపరేషన్ తప్పనిసరంటూ చెప్పాడు. అందుకు కుటుంబసభ్యులను బలవంతంగా ఒప్పించాడు.



యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ బాలుడికి ఆపరేషన్ చేశాడు. కాసేపటికే అతడి పరిస్థితి విషమించింది. కంగారు పడిన ఆ నకిలీ వైద్యుడు మెరుగైన చికిత్స కోసం అతడిని పెద్దాస్పత్రికి అంబులెన్స్‌లో తరలించాడు. బాలుడు మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మృతదేహాన్ని అక్కడే వదిలేసి నకిలీ డాక్టర్ సహా సిబ్బంది పరారయ్యారు. ఈ ఘటనపై తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. "మా మనవడికి పలుమార్లు వాంతులు కావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లాం. కాస్త కుదుటపడిన తర్వాత ఇంటికి తీసుకెళ్తుండగా.. ఆ వైద్యుడు ఆపరేషన్ చేయాల్సిందేనని పట్టుబట్టాడు. యూట్యూబ్ చూస్తూ సర్జరీ చేయడాన్ని మేం గమనించాం. అతడి విద్యార్హతలు తెలుసుకోకుండా మా అబ్బాయిని ఆస్పత్రిలో చేర్పించాం" అంటూ బాలుడి తాతయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

## స్కై ఫౌండేషన్
# 260వ అన్నదానం



ముందడుగు హైదరాబాద్:
హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్ ఫుట్ పాత్ల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి ఆహారం అందించారు. ఈ అభాగ్యులందరికి ఆశ్రయం కలిపించి ఆహారం వైద్యం అందించి స్వయం ఉపాధి కలిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ 260వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు అఖిల్, ఎం. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముందడుగు
సోమవారం,
09-09-2024,
హైదరాబాద్

# ఆ గ్రామంలో ప్రతి ఇంటిలో ఓ ఉపాధ్యాయుడు

## అక్కడ 600 మంది ఉపాధ్యాయులు ఉన్నారు



ముందడుగు కర్ణాటక:

దేశంలో ఎన్నో గ్రామాలు ఉన్నాయి.. కొన్ని గ్రామాలకు కొంత చరిత్ర ఉంది.. అక్కడ ఆచారాలు, సంప్రదాయాలు, వారి అలవాట్లు గ్రామానికి మంచి పేరును తీసుకోస్తాయి. అలాంటిది ఒక గ్రామంలో అందరూ విద్యావంతులే ఉన్నారు. విద్య నేర్పే గురువులు ఇంటికొకరు ఉన్నారు. అందుకే ఈ గ్రామాన్ని 'పంతుళ్ల పల్లె' అని కూడా పిలుస్తుంటారు. ఇంచల్.. కర్ణాటకలోని బెళగావి జిల్లా సావడట్టి తాలూకాలోని ఓ గ్రామం. గ్రామ జనాభాలో పది శాతం అనగా 600 మంది ఉపాధ్యాయులు గ్రామంలోని దాదాపు ప్రతి కుటుంబంలో ఒకరు ఉపాధ్యాయ వృత్తిని తమ జీవనోపాధిగా ఎంచుకోవడం విశేషం. సిద్ధ సంస్థాన్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు డాక్టర్ శివానంద భారతి స్వామీజీ దూరదృష్టితో చేపట్టిన చర్యలే నేడు ఆ గ్రామంలో విద్యా కుసుమాలు పరిమళాలు వెదజల్లుతున్నాయి.

### 1984లో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రం

1970 దశకంలో ఆ గ్రామంలో ఒకే ఒక్క ప్రాథమిక పాఠశాల ఉండేది. ఇక్కడ ఉన్నత విద్యా సంస్థల ఆవశ్యకతను గుర్తించిన డాక్టర్ శివానంద భారతి మరికొందరు నిబద్ధతగల టీచర్లతో కలిసి ఓ విద్యా సొసైటీని స్థాపించారు. ఇక్కడ 1984లో గ్రామీణ ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం ఏర్పడింది. ఈ కేంద్రంలో ఇంచల్ గ్రామానికి చెందిన వారికి ఉచితంగా శిక్షణ, భోజనం సదుపాయం కల్పించారు. 1988 నుంచి సగటున ప్రతి ఏడాది ఇంచల్‌కు చెందిన 20 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందేవారు.

### సైన్యంలో కూడా ఎక్కువే

దేశ ప్రజలను విద్యావంతులను చేయడం ఎంత ముఖ్యమో.. దేశ రక్షణ కూడా అంతే ప్రాధాన్యం గలదని ఇంచల్‌వాసులు గుర్తించారు. దీంతో చాలామంది యువకులు దేశ సైన్యంలో చేరేందుకు సిద్ధపడ్డారు. ఇంచల్ గ్రామానికి చెందిన 300 మందికిపైగా యువకులు నేడు దేశ త్రివిధ దళాల్లో సేవలందిస్తున్నారు.




# పారాలింపిక్స్‌లో భారత్‌కు పతకాల పంట

## రికార్డు స్థాయిలో సాధించిన 29 పతకాలు

## 18వ స్థానంలో నిలిచిన భారత్

ముందడుగు జాతీయం:

పారాలింపిక్స్‌లో భారత్ పతకాల పంట పండించింది. పారిస్ వేదికగా ఆగస్టు 28న మొదలై సెప్టెంబర్ 08తో ముగిశాయి. 2020 టోక్యో పారాలింపిక్స్‌లో 5 స్వర్ణాలు సహా 19 పతకాలు సాధించిన భారత్, ఈ సారి 25 పతకాలపై గురిపెట్టింది. మొత్తం 84 మంది అథ్లెట్లు బరిలో నిలిచారు. మన అథ్లెట్లు అంచనాలను మించి అద్భుతమైన ప్రదర్శన చేయడంతో భారత్ రికార్డు స్థాయిలో 29 పతకాలు సాధించింది. ఇందులో అత్యధిక మెడల్స్ అథ్లెటిక్స్‌లోనే రావడం విశేషం. ఈ విభాగంలో నాలుగు స్వర్ణాలు సహా 17 పతకాలు వచ్చాయి. ఓవరాల్‌గా ఏడు స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్యాలతో 18వ స్థానంలో నిలిచింది. పారాలింపిక్స్ చరిత్రలో భారత్ అత్యధిక పతకాలు సాధించడం ఇదే తొలిసారి. స్విట్జర్లాండ్, దక్షిణ కొరియా, బెల్జియం, అర్జెంటీనా వంటి దేశాలను వెనక్కినెట్టి టాప్-20లో నిలిచింది.

### పతకాలు సాధించిన అథ్లెట్లు

1) అవని లేఖరా - స్వర్ణం (షూటింగ్) మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ SH1)
2) మోనా అగర్వాల్ - కాంస్యం (షూటింగ్) మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ SH1)
3) ప్రీతి పాల్ - కాంస్యం (అథ్లెటిక్స్) మహిళల 100మీ T35
4) మనీశ్ నర్వాల్ - రజతం (షూటింగ్) పురుషుల ఎయిర్ పిస్టల్ SH1
5) రుబీనా ఫ్రాన్సిస్ - కాంస్యం (షూటింగ్) మహిళల 10మీ ఎయిర్‌పిస్టల్ SH1
6) ప్రీతి పాల్ - కాంస్యం (అథ్లెటిక్స్) మహిళల 200మీ T35
7) నిషాద్ కుమార్ - రజతం (అథ్లెటిక్స్) పురుషుల హైజంప్ T47
8) యోగేశ్ కతునియా - రజతం (అథ్లెటిక్స్) పురుషుల డిస్కస్ త్రో F56
9) నితేష్ కుమార్ - స్వర్ణం (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ SL3
10) తులసిమతి మురుగేశన్ - రజతం (బ్యాడ్మింటన్) మహిళల సింగిల్స్ SU5
11) మనీశా రామదాస్ - కాంస్యం (బ్యాడ్మింటన్) మహిళల సింగిల్స్ SU5
12) సుహాస్ యతిరాజ్ - రజతం (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ SL4
13) రాకేశ్ కుమార్/శీతల్ దేవి - కాంస్యం (ఆర్చరీ) ఆర మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ ఓపెన్
14) సుమిత్ అంటిల్ - స్వర్ణం (అథ్లెటిక్స్) జావెలిన్ త్రో ఎఫ్64
15) నిత్య శ్రీ శివన్ - కాంస్యం (బ్యాడ్మింటన్) మహిళల సింగిల్స్ SH6
16) దీప్తి జీవాంజీ - కాంస్యం (అథ్లెటిక్స్) మహిళల 400 మీటర్ల టీ20
17) శరద్ కుమార్ - రజతం (అథ్లెటిక్స్) పురుషుల హైజంప్ టీ63 (అథ్లెటిక్స్)
18) మరియప్పన్ తంగవేలు - కాంస్యం (అథ్లెటిక్స్) పురుషుల హైజంప్ టీ63
19) అర్జీత్ సింగ్ - రజతం (అథ్లెటిక్స్) పురుషుల జావెలిన్ త్రో F46
20) గుర్జర్ సుందర్ సింగ్ - కాంస్యం (అథ్లెటిక్స్) పురుషుల జావెలిన్ త్రో F46
21) సచిన్ ఖిలారీ - రజతం (అథ్లెటిక్స్) పురుషుల షాట్‌పుట్ ఎఫ్46
22) హర్విందర్ సింగ్ - స్వర్ణం (ఆర్చరీ) పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్
23) ధరంబీర్ సింగ్ - స్వర్ణం (అథ్లెటిక్స్) పురుషుల క్లబ్ త్రో 51
24) ప్రణవ్ - రజతం (అథ్లెటిక్స్) పురుషుల క్లబ్ త్రో 51
25) కపిల్ పర్మార్ - కాంస్యం (జూడో) పురుషుల -60 కేజీల జే1
26) ప్రవీణ్ కుమార్ - స్వర్ణం (అథ్లెటిక్స్) పురుషుల హైజంప్ T64
27) హోకాటో హోటోజి సెమా - కాంస్యం (అథ్లెటిక్స్) పురుషుల షాట్‌పుట్ ఎఫ్57
28) సిమ్రాన్ - కాంస్యం (అథ్లెటిక్స్) మహిళల 200 మీటర్ల టీ12
29) నవదీప్ సింగ్ - స్వర్ణం (అథ్లెటిక్స్) పురుషుల జావెలిన్ త్రో F41

ముందడుగు
సోమవారం, 09-09-2024, హైదరాబాద్



# 12 ఏళ్ల నుంచి రోజుకు 30 నిమిషాలే నిద్ర

## ▪ మనిషి మళ్లీ పూర్తి ఆరోగ్యంగానే
## ▪ తక్కువ నిద్రపై తరగతులు నిర్వహిస్తున్న హోరి

ముందడుగు ప్రత్యేకం: మనిషికి కాస్త నిద్ర తక్కువైనా పిచ్చిపిచ్చిగా ఉంటుంది.. మంచి ఆరోగ్యానికి, మంచి నిద్ర చాలా అవసరం.. ప్రతి మనిషి రోజుకు కనీసం 6-8 గంటల వరకు నిద్ర పోవాలని నిపుణులు చెబుతుంటారు. సరైన నిద్ర లేకపోతే దాని ప్రభావం ఆరోగ్యంపై చూపిస్తుంది. కాని జపాన్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఉండే హయాగోకు చెందిన 'డయాసుకె హోరి' అనే వ్యక్తి ప్రతి రోజు కేవలం 30 నిమిషాలు నిద్రపోతాడు. ఇలా గత 12 ఏళ్ల నుంచి చేస్తూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని 'ది సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' మీడియా వెల్లడించింది. తన జీవితాన్ని డబుల్ చేసుకునే ఉద్దేశంలో భాగంగానే ఇలా తన నిద్రను ప్రతి రోజు అరగంటకు పరిమితం చేసుకున్నాడట. 30 నిమిషాల పాటు నాణ్యమైన నిద్రతో కావాల్సిన విశ్రాంతిని పొందేలా శరీరాన్ని, మెదడును ట్రెయిన్ చేసినట్లు అందులో పేర్కొంది. ఇలా రోజుకు అరగంట పాటు మాత్రమే నిద్రపోతూనే వర్క్ ఎఫిషియన్సీని హోరి పెంచుకున్నాడట.

### నాణ్యమైన నిద్రతో ఎక్కువ ప్రయోజనం

రోజూ అరగంట పాటు నిద్రపోతూ ఎలా యాక్టివ్‌గా ఉండవచ్చో మీడియాకు వివరించారు 40 ఏళ్ల డయాసుకె హోరి. ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం, క్రీడలు ఆడటం, తినడానికి గంట ముందు కాఫీ తాగడం వంటివాటితో నిద్రమత్తును దూరం చేసుకోవచ్చని చెబుతున్నాడు. వృత్తిరీత్యా పారిశ్రామికవేత్త అయిన డయాసుకె, క్వాలిటీ స్లీప్ ప్రాముఖ్యత గురించి చెప్పుకొచ్చాడు. సాధారణంగా ఎక్కువ గంటలు నిద్రపోయే బదులు తక్కువ సమయంలోనే నాణ్యమైన నిద్రతో ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వెల్లడించాడు. తాను అదే ఫాలో అవుతాడట. ఉదాహరణకు వైద్యులు, పోలీసులు వంటి అత్యవసర విభాగాల్లో పనిచేసేవారు తక్కువ సమయం నిద్రపోతారు. అయినా, వారు తమ వృత్తిపై ఫోకస్ కోల్పోకుండా చేస్తారు. దీనికి కారణం నాణ్యమైన నిద్రపోవడమేనంటూ మీడియాతో చెప్పుకొచ్చాడు.

### ఒకరోజు కేవలం 26 నిమిషాలే నిద్ర

హోరి నిజంగానే అరగంట నిద్రపోతున్నాడా అని తేల్చుకునేందుకు జపాన్‌కు చెందిన యోమియురి టీవీ ఓ రియాలిటీ షో చేసింది. హోరితో కలిసి ఆ టీవీ సిబ్బంది 3 రోజుల పాటు చాలా దగ్గరగా గడిపారట. ఒక రోజు హోరి కేవం 26 నిమిషాల పాటే నిద్రపోయి లేచాడని, తిరిగి యథావిధిగా ఫుల్ ఎనర్జీతో బ్రేక్‌ఫాస్ట్ చేసి పనికి వెళ్లారట. జిమ్‌లో కూడా ఉత్సాహంగా వర్కవుట్స్ చేసినట్లు ఈ షో ద్వారా తేలిందట. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, డయాసుకె హోరి 'జపాన్ షార్ట్ స్లీపర్స్ ట్రైనింగ్ అసోసియేషన్ 2016' అనే కంపెనీని సైతం స్థాపించి నిద్ర, ఆరోగ్యంపై క్లాసులు నిర్వహిస్తున్నారు. తక్కువ సమయం పాటు నిద్రపోయి మిగతా సమయమంతా ఎలా యాక్టివ్‌గా ఉండాలో ఇందులో కోచింగ్ ఇస్తున్నారు. అలా ఇప్పటివరకు 2,100 మందిని అల్ట్రా షార్ట్ స్లీపర్స్‌గా తయారు చేశారు.

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో

# గణపతి నవరాత్రి వేడుకలు ప్రారంభం




ముందడుగు హైదరాబాద్: యూత్ ఫర్ యాంటీ కరప్షన్ హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు మొదలయ్యాయి. శనివారం ఉదయం పూజారి మధుకుమారచార్యులు పూజలు నిర్వహించి వినాయకుడిని ప్రతిష్టించారు. ఈ పూజా కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, మీడియా కార్యదర్శి జయరాం, బృంద సభ్యులు జి. హరిప్రకాశ్, వరికుప్పల గంగాధర్, కొమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు. రెండవరోజు జరిగిన పూజా కార్యక్రమంలో డా. సుచిత కవలే, గీతానంద్, రమేశ్ బాబు, ప్రశాంత్ పాల్గొన్నారు. గీతానంద్ గణనాధుడికి తీర్థప్రసాదాలు సమర్పించగా, డా. సుచిత కవలే స్వీట్స్ అందించారు,




# విశాఖను వణికిస్తున్న వర్షాలు..

## ఆ నాలుగు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు

ముందడుగు అమరావతి : ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షా లతో విశాఖపట్నంవాసులు భయాందోళనకు గురవుతున్నారు. నగరంలోని గోపలపట్నంలో రామకృష్ణనగర్ కాళీమాత ఆలయం దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియల ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. ఎంవీసీ కాలనీలోని ప్రధాన డ్రైనేజ్ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రాగల 24 గంటల్లో భారీ వర్షా లు పడుతాయని



వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం వర్షా ల కారణంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం జిల్లాల్లోని విద్యా సంస్థలకు ముందస్తుగా సెలవు ప్రకటించారు.